క్లుప్తంగా

8న శంకర విజయేంద్ర సరస్వతి అనుగ్రహ భాషణం

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): మొగల్రాజపురంలోని సిద్ధార్థ ఆడిటోరియంలో ఈ నెల 8 తేదీ శనివారం సాయంత్రం 6.30 గంటలకు కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి మహాస్వామి వారిచే అనుగ్రహ భాషణం జరుగుతోందని ముమ్మనేని సుబ్బారావు సిద్ధార్థ కళాపీఠం అధ్యక్షుడు పాలడుగు లక్ష్మణరావు ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కల వారు కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు.

శారదా కళాశాల స్వర్ణోత్సవ లోగో ఆవిష్కరణ



గాంధీనగర్(విజయవాడసెంట్రల్): గాంధీనగర్‌లో శారదా కళాశాల స్వర్ణోత్సవ లోగోను కంచి కామకోటి పీఠం 70వ జగద్గురువులు శ్రీ విజయేంద్ర సరస్వతి స్వామిజీ ఆవిష్కరించారు. విజయవాడ నగర పర్యటనకు వచ్చిన ఆయన బుధవారం శారదా కళాశాలను సందర్శించారు. శారదా కళాశాల 50వ వసంతంలో అడుగుపెట్టిన సందర్భంగా కళాశాల యాజమాన్యం రూపొందించిన స్వర్ణోత్సవాల లోగోను ఆవిష్కరించిన ఆయన తన సందేశాన్ని ఇచ్చారు. 50 ఏళ్ల కళాశాల ప్రస్థానాన్ని యాజమాన్యం కంచి స్వామికి వివరించింది. విజయేంద్ర సరస్వతి స్వామిజీ విద్యార్థులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ కుందా సీతారామశాస్త్రి, కుందా రామనారాయణ, కరస్పాండెంట్ వరప్రసాద్, శారదా డిగ్రీ, జూనియర్, కళాశాలల, స్కూల్ ప్రిన్సిపాల్స్ నాగేశ్వర శర్మ, లుక్కా శ్రీధర్, నరసింహామూర్తి తదితరులు పాల్గొన్నారు.

యాగశాల నిర్మాణానికి భూమిపూజ



చిట్టినగర్(విజయవాడపశ్చిమ): యాగాలు, హోమాలతో లోకం సుభిక్షంగా ఉంటుందని, లోక కళ్యాణార్థం నిర్వహించే యాగాలు, హోమాల్లో పాల్గొనడం పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నామని పలువురు పేర్కొన్నారు. నైనవరం ఫ్లై ఓవర్ దిగువన శ్రీదేవి కరుమారి అమ్మన్ శక్తిపీఠంలో 27వ తేదీ నుంచి ప్రారంభమయ్యే సహస్ర చండీ యాగం నిమిత్తం యాగశాల నిర్మాణానికి బుధవారం భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమానికి నగర డీసీపీ క్రైమ్ వెంకటరత్నం, నగర డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ, 45వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి పాల్గొన్నారు. అతిథులను పీఠాధిపతి కరుమారి దాసు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం యాగశాల నిర్మాణానికి భూమిపూజ, గణపతి పూజలు నిర్వహించారు. అతిథులు పూజా కార్యక్రమాలను నిర్వహించి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు పాల్గొన్నారు.

అలరించిన నృత్య ప్రదర్శనలు



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రి కళావేదికపై హైదరాబాద్‌కు చెందిన వీఎస్‌ఆర్‌కే కళాక్షేత్రానికి చెందిన పలువురు నృత్యకారులు చేసిన ఆంధ్ర, భరత నాట్య ప్రదర్శనలు భక్తులకు విశేషంగా అలరించాయి. చైత్రమాస బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన ఈ నృత్య ప్రదర్శనలో వేదాల జానకీ పర్యవేక్షణలో మృదుల, హరిప్రియ, మెనాలి, లలితారాణి, మాస్టర్ శ్రీవైభవ్‌లు చక్కటి నాట్య ప్రతిభను కనబర్చారు. నృత్య ప్రదర్శన అనంతరం వారికి అమ్మవారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలను అందజేశారు.

శాస్త్రోక్తంగా పూర్ణాహుతి

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): వన్‌టౌన్‌లోని శ్రీ భ్రమరాంబ మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం (పాతశివాలయం)లోని స్వామి సన్నిధిలో పూర్ణాహుతి కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా బుధవారం నిర్వహించారు. ఆలయంలో స్వామి సన్నిధిలో జరుగుతున్న వసంత నవ రాత్రి మహోత్సవాల్లో భాగంగా ఉదయం పలు ప్రత్యేక వైదిక కార్యక్రమాలను జరిపారు. అందులో భాగంగా బలిహారణలు, కొట్నాల ఉత్సవం, వసంతోత్సవం తదితర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో స్వామి వారికి నివేదించిన అన్నప్రసాదాన్ని భక్తులకు వితరణ చేశారు. ఆలయ కార్య నిర్వహణాధికారి ఎస్ హేమలతాదేవి పర్యవేక్షించారు.

బాబూ జగ్జీవన్‌రామ్ గొప్ప సంస్కరణ వాది

వాడవాడలా ఘన నివాళులు



బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్, ఎమ్మెల్యేలు వెలంపల్లి, మల్లాది విష్ణు, మేయర్ భాగ్యలక్ష్మి, గౌతమ్‌రెడ్డి



గిరిపురంలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే మల్లాది విష్ణు, అనిత, నాయకులు



సింగ్‌నగర్‌లో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ రుహుల్లా, కార్పొరేటర్ షాహీనాసుల్తానా, పార్టీ శ్రేణులు



ఎస్‌ఆర్‌ఆర్ కళాశాలలో నివాళులర్పిస్తున్న శేషుకుమార్, అధ్యాపకులు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ గొప్ప సంస్కరణవాది అని ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్, ఎమ్మెల్యేలు వెలంపల్లి శ్రీనివాసరావు, మల్లాది విష్ణు పేర్కొన్నారు. ఐలాపురం కన్వెన్షన్‌లో వైఎస్సార్ సీపీ నగర ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్ 115వ జయంతి కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. తొలుత జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్, ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, వెలంపల్లి శ్రీనివాసరావు, ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ పూనూరు గౌతమ్‌రెడ్డి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైఎస్సార్ సీపీ ఎస్సీ విభాగం నగర అధ్యక్షుడు బూదాల శ్రీను అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. బాబూ జగ్జీవన్ రామ్ కేంద్ర ప్రభుత్వంలో 14 శాఖలు నిర్వర్తించారని, ఆయన చేపట్టిన ప్రతి శాఖకు వన్నె తెచ్చారని కొనియాడారు. దేశంలో అనేక చట్టాలు, సంస్కరణలను తీసుకొచ్చిన మహనీయుడని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. జగ్జీవన్‌రామ్ బాటలోనే నడుస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు నామినేటెడ్ పనులు, పదవుల్లో 50 శాతం కేటాయిస్తూ చట్టం చేసి, పరిపాలనలోనూ భాగస్వాములను చేశారని వివరించారు. స్వాతంత్య్ర భారత దేశంలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల కోసం తపన పడిన ముఖ్యమంత్రులు వైఎస్సార్, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని స్పష్టంచేశారు. ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ.. జవహర్‌లాల్ నెహ్రూ, మొరార్జీదేశాయ్ కేబినెట్లలో బాబూ జగ్జీవన్‌రామ్ పనిచేశారని, స్వాతంత్య్ర సంగ్రామంలోనూ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. కంచికచర్ల వద్ద పెత్తందార్ల దాష్టీకానికి బలైన బాధితుడి కుటుంబాన్ని పరామర్శించేందుకు ఢిల్లీ నుంచి వచ్చారని, అదే ఆయన కార్యదక్షతకు నిదర్శనమని పేర్కొన్నారు. అందరూ చదువు కోవాలన్నదే బాబూజీ సిద్ధాంతమని, దానిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తూ.చ. తప్పక పాటిస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్ మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ బాటలో మనం నడవాలన్నారు. చదువుతో పాటు ప్రజలందరికీ మేలు చేసే విధంగా ఉండాలని కోరారు. ఫైబర్ నెట్ చైర్మన్ పూనూరు గౌతంరెడ్డి మాట్లాడుతూ.. 28 ఏళ్ల చిరుప్రాయంలోనే జగ్జీవన్ రామ్ చట్ట సభల్లో అడుగు పెట్టి, కేంద్రంలో తాను నిర్వర్తించిన అనేక శాఖలను ప్రక్షాళన చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు, మాజీ ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకర్, విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్, ఎస్సీ కమిషన్ సభ్యుడు కాలే పుల్లారావు, ఎస్సీ విభాగం నగర అధ్యక్షుడు బూదాల శ్రీను, ఎస్సీ విభాగం నాయకులు మధిర ప్రభాకర్, నెలకుర్తి రమేష్, పొలిమెట్ల శరత్ తదితరులు పాల్గొన్నారు.

దార్శనికుడు బాబూ జగ్జీవన్‌రామ్

లబ్బీపేట(విజయవాడతూర్పు): సామాజిక వివక్షతలను రూపుమాపేందుకు అహర్నిశలు పరితపించి, కడవరకూ రాజీలేని పోరాటం కొనసాగించిన దార్శనికుడు బాబూ జగ్జీవన్‌రామ్ అని సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. స్వాతంత్య్ర సమరయోధుడు, దేశ మాజీ ఉప ప్రధాని జగ్జీవన్‌రామ్ 115వ జయంతి వేడుకలు బుధవారం గిరిపురంలో జరిగాయి. 24వ డివిజన్ కార్పొరేటర్ కుక్కల అనిత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లాది విష్ణు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే జగ్జీవన్ రామ్ అనేక పోరాటాలు చేశారన్నారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. కుక్కల రమేష్, కొమ్ము చంటి, బొంగరాల భాస్కరరావు, నాగభూషణం, మోహనరావు, భాను పాల్గొన్నారు.

డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో..

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ డాక్టర్ మాచర్ల సుహాసిని, సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ నరసింహానాయక్, డాక్టర్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

మహోన్నత వ్యక్తి జగ్జీవన్‌రామ్

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): అణగారిన వర్గాల ప్రజల అభ్యున్నతికి... దేశాభివృద్ధికి విశేష కృషిచేసిన మహోన్నత వ్యక్తి బాబూ జగ్జీవన్‌రామ్ అని ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా కొనియాడారు. భారత మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు సింగ్‌నగర్, పాయకాపురం పరిసర ప్రాంతాల్లో బుధవారం ఘనంగా జరిగాయి. సింగ్‌నగర్ డాబాకొట్లు సెంటర్‌లోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద జరిగిన వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ రుహుల్లా ముందుగా 59వ డివిజన్ కార్పొరేటర్ ఎండీ షాహీనా సుల్తానా, వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ నాయకులు, దళిత సంఘాల పెద్దలతో కలిసి జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నాయకులు ఎండీ హఫీజుల్లా, కంభగళ్ల రాజు, ఆదిరాల విజయ్‌కుమార్, సురేష్, గెల్లిపోగు రాజు, దేవిరెడ్డి రమేష్‌రెడ్డి, చింతా శ్రీను పాల్గొన్నారు.

వాంబేకాలనీలో..

జనంలో మనం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను వాంబేకాలనీలో నిర్వహించారు. ఆ సంస్థ వ్యవస్థాపకుడు పొదిగింటి నాగరాజు, గౌరవ అధ్యక్షుడు బోగాల అనిల్ నివాళులర్పించారు. స్థానికులకు పండ్లు పంపిణీ చేశారు. సంస్థ సభ్యులు వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, కుంచం యోహాను, సోమేశ్వరరావు పాల్గొన్నారు.
– సింగ్‌నగర్ లూనాసెంటర్, ప్రకాష్‌నగర్, శాంతినగర్, రాజీవ్‌నగర్, కండ్రిక ప్రాంతాల్లో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను పలు స్వచ్ఛంద సంస్థలు, కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి, వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఎస్‌ఆర్‌ఆర్ కళాశాలలో..

మధురానగర్(విజయవాడసెంట్రల్): నగరంలోని ఎస్‌ఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి పాల్గొని జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. జగ్జీవన్‌రామ్ గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు. కార్యక్రమంలో పాల్గొన్న జేసీజీటీఏ ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షుడు డాక్టర్ కె.ఆర్.జి శేషుకుమార్ మాట్లాడుతూ దేశానికి రక్షణశాఖ మంత్రిగా, ఉపప్రధానిగా సమర్థవంతంగా వ్యవహరించి ప్రపంచవ్యాప్తంగా మన్ననలు పొందారని కొనియాడారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ నాగార్జున, డాక్టర్ కొల్లేటి రమేష్, కళాశాల అధ్యాపకులు డాక్టర్ సుకుమార్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో..

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): బందరు రోడ్డులోని ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ తిప్పరమల్లి జమల పూర్ణమ్మ పాల్గొని నివాళులర్పించారు. ఆలిండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ రమాదేవి, జి.ఉమారాణి, సిబ్బంది కె.రాంబాబు, గోపాలరావు, ఫణిబాబు, దుర్గాంబ పాల్గొన్నారు.



జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జమల పూర్ణమ్మ

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించారని వైఎస్సార్ సీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. భవానీపురంలోని ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పొలిమెట్ల శరత్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మేయర్ రాయన భాగ్యలక్ష్మి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ.. జగ్జీవన్‌రామ్ ఆశయాలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. పాలనలో ఆయా వర్గాలకు చక్కటి అవకాశాలు కల్పించారన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కార్పొరేటర్ పడిగపాటి చైతన్య రెడ్డి, మైలవరపు దుర్గారావు, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు బూదాల శ్రీనివాసరావు, నాయకులు జయప్రకాశ్ కెనడి, కనకారావు, విశ్వనాథ రవి, కొండపల్లి బుజ్జి, కామళ్ల జోజి, తోకల శ్యామ్, జోసఫ్, తాండ్ర ఇంద్ర, విజయలక్ష్మి, మధిర ప్రభాకర్, ప్రభు దాస్, కురకుల నాగ, పోతిరెడ్డి సుబ్బారెడ్డి, కేసరి చిన్నోడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్యకర్తలే వైఎస్సార్ సీపీకి బలం



గృహ సారథులకు కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్సీ రుహుల్లా, కార్పొరేటర్ షాహీనా సుల్తానా



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విష్ణు, డెప్యూటీ మేయర్ శ్రీశైలజ

గృహసారథులకు 'మా నమ్మకం నువ్వే జగన్' కిట్ల అందజేత

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): వైఎస్సార్ సీకి బలం పార్టీ కుటుంబ సభ్యులైన కార్యకర్తలేనని, ప్రజా సంక్షేమం కోసం ధర్మయుద్ధం చేస్తున్న జగనన్నకు తోడుగా ప్రతి కార్యకర్త కొండంత అండగా నిలవాలని ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా పిలుపునిచ్చారు. 59వ డివిజన్‌లోని గృహసారథులకు 'మా నమ్మకం నువ్వే జగన్' కిట్‌లను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గృహసారథులతో ఆయన సమావేశం నిర్వహించారు. దేశ చరిత్రలో వైఎస్సార్ సీపీ సాధించిన ప్రతి ఘనతకు మూలస్తంభాలు కార్యకర్తలేనని చెప్పారు.. పార్టీ కార్యకర్తల నమ్మకాన్ని ఏమాత్రం వమ్ముచేయకుండా మన జగనన్న తన పాలనతో ప్రతి నిరుపేద జీవితానికి బంగారు భవిష్యత్తును ప్రసాదిస్తున్నారన్నారు. ప్రతి పథకంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. 59వ డివిజన్ కార్పొరేటర్ ఎండీ షాహీనాసుల్తానా, నాయకులు ఎండీ హఫీజుల్లా, చింతా శ్రీను, ఆదిరాల విజయ్‌కుమార్, కంభగళ్లరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను వివరించాలి..

గత టీడీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్రాన్ని ఎలా అడ్డగోలుగా దోచుకున్నారు.. నేడు మన జగనన్న ప్రభుత్వ హయంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలేంటీ, ప్రభుత్వ పథకాలు ఏ విధంగా ఇంటికి వచ్చి అందిస్తున్నారనేటటువంటి వ్యత్యాసాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాల్సిన బాధ్యత గృహ సారథులపైనే ఉందని ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 58వ డివిజన్‌లోని డివిజన్ కన్వీనర్‌లు, గృహసారథులు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం సింగ్‌నగర్ షాదీఖానాలో బుధవారం జరిగింది. దీనిలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్షాలు, ఎల్లో మీడియాతో రాష్ట్రంలో ఏదో జరిగిపోతుందనే గందరగోళాన్ని సృష్టిస్తున్నారని, రాష్ట్ర ప్రజలు ఎవరిపక్షంగా నిలబడాలో స్పష్టంగా ఉన్నారనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి మన జగనన్న ప్రభుత్వం ఊహించినదానికంటే ఎక్కువ మేలే చేసిందన్నారు. పార్టీ కుటుంబ సభ్యులు, గృహసారథులు, కన్వీనర్లు ఐక్యంగా ప్రజల్లోకి వెళ్లి, ప్రతిపక్షాలు చేస్తున్న ప్రతి అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. నాయకులు అవుతు శ్రీనివాసరెడ్డి, మోదుగుల గణేష్, ఎండీ అఫ్రోజ్, తోపుల వరలక్ష్మి పాల్గొన్నారు.

అక్కచెల్లెమ్మలు వ్యాపారవేత్తలుగా ఎదగాలి

- ఎమ్మెల్యే మల్లాది విష్ణు
- పలు ప్రాంతాల్లో వైఎస్సార్ ఆసరా సంబరాలు



మహిళలకు చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే విష్ణు, డెప్యూటీ మేయర్ శ్రీశైలజ తదితరులు

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): రాష్ట్రంలోని అక్కచెల్లెమ్మలందరూ పెద్ద వ్యాపార వేత్తలుగా ఎదగాలనేదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 63, 64 డివిజన్లలోని రాజీవ్ నగర్, కండ్రిక ప్రాంతాలలో 'వైఎస్సార్ ఆసరా సంబరాలు' బుధవారం ఘనంగా జరిగాయి. వీటిలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మహిళలంతా జగనన్న ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి సంక్షేమ పథకం ఆడపడుచుల జీవితాల్లో పండుగ వాతావరణాన్ని తీసుకువస్తుందని చెప్పారు. పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మలను మోసం చేసిన చంద్రబాబుకు మహిళల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు మహిళా సంక్షేమాన్ని పట్టించుకోని టీడీపీ ఇప్పుడు కపట నాటకాలు ఆడడాన్ని రాష్ట్ర ప్రజలంతా గమనిస్తూ ఉన్నారని, రానున్న 2024 ఎన్నికల్లో టీడీపీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం తథ్యమన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ మాట్లాడుతూ గత టీడీపీ హయంలో కేవలం ఓట్ల కోసం, ఎన్నికల సమయంలో మాత్రమే సంక్షేమ పథకాలు గుర్తుకువచ్చాయన్నారు. మన సీఎం జగనన్న ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని తూచ తప్పకుండా అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుంచే అమలుచేశారని చెప్పారు. రాష్ట్రంలోని మహిళా లోకానికి జగనన్న ప్రభుత్వం ఇస్తున్నంత ప్రాధాన్యత దేశంలో ఏ ప్రభుత్వం ఇవ్వడం లేదని, మహిళలంతా సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి వెన్నుదన్నుగా నిలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ముందుగా దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకంచేసి, మహిళలకు చెక్కులు పంపిణీ చేశారు. కార్పొరేటర్లు మోదుగుల తిరుపతమ్మ, యరగొర్ల తిరుపతమ్మ, పీఓయూసీడీ శకుంతల, జోనల్‌కమీషనర్ సృజన, సీడీఓ జగదీశ్వరీ, పెద్ద సంఖ్యలో పొదుపు సంఘాల మహిళలు హాజరయ్యారు.

అనధికార నిర్మాణం కూల్చివేత



పటమట(విజయవాడతూర్పు): నగరంలో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ అనుమతి లేకుండా ఎలాంటి కట్టడాలు చేపట్టినా కూల్చేస్తామని వీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ జీవీజీఎస్‌వీ ప్రసాద్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఒన్‌టౌన్ కెనాల్‌రోడ్డు వినాయక స్వామి గుడి వద్ద అక్రమంగా అదనపు అంతస్తు నిర్మాణం చేపడుతున్నట్లు ఫిర్యాదు రావటంతో తమ సిబ్బంది గుర్తించి స్థానిక బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ గందం ప్రసాద్ ఆధ్వర్యంలో అక్రమ నిర్మూలన దళం కూల్చి వేశారన్నారు. నగర పాలక సంస్థ నుంచి భవన నిర్మాణ అనుమతులు, ప్లాన్ మంజూరు లేకుండా నిర్మాణం చేపడితే సంబంధిత యజమానులకు జరిమానా విధించటంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కనులపండువగా కల్యాణోత్సవం



స్వామి వార్ల ఊరేగింపు

సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): స్థానిక సత్యనారాయణపురంలోని శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి దేవస్థానంలో వేం చేసి ఉన్న శ్రీఅన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వర స్వామి వార్ల 90వ వార్షిక త్రయాహ్నిక కల్యాణోత్సవం బుధవారం కనులపండువగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దేవస్థానంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అశేష భక్తజన సందోహం మధ్య వేద మంత్రోచ్చరణల మధ్య శివపార్వతుల కళ్యాణం వైభవోపేతంగా జరిగింది. ఉదయం నిత్య పూజ, నిత్యోపాసన, స్వామి వారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, అమ్మవారికి పంచామృత స్నపనాభిషేకం నిర్వహించారు. రాత్రి స్వామివార్లను మేళతాళాలతో వీధుల్లో పల్లకిలో ఊరేగింపు చేపట్టి శివాజీకేఫ్‌సెంటర్‌లో ఎదుర్కోలు సన్నాహం జరిగింది. వేడుకల్లో సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. భక్తి ప్రపత్తులతో ధ్యానిస్తే కష్టాలన్నీ తొలగిపోయి, సకల శుభాలు కలుగుతాయన్నారు. ఆ ముక్కంటి కరుణా కటాక్షాలు నియోజకవర్గ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. కార్పొరేటర్ శర్వాణీ మూర్తి, ఈఓ యడ్లపల్లి సీతారామయ్య, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కొల్లూరు రామకృష్ణ, భక్తులు పాల్గొన్నారు.

వలివేటి సంగీత సేవలను ఆదర్శంగా తీసుకోవాలి



విజయవాడ కల్చరల్: సంగీత విద్వాంసుడు ప్రయోక్త వలివేటి వేంకటలక్ష్మీనరసింహం సంగీత సేవలను ఆదర్శంగా తీసుకోవాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. లక్ష్మీనరసింహం 73 జయంతి వేడుకల ముగింపు సందర్భంగా దుర్గాపురంలోని ఘంటసాల కళాశాలలో బుధవారం సంగీత రంగానికి చెందిన దావులూరి వీరభద్రరావుకు వలివేటి వెంకటలక్ష్మీ నరసింహం స్మారక సంగీత సాహిత్యరత్న పురస్కారం, సంక్షిప్త రామాయణగానం, మనసిజ వయోలిన్ కచేరి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వి.శివరామకృష్ణ మాట్లాడుతూ.. సంగీత సాహిత్యాల మేలికలయిక వీవీఎల్‌ఎన్‌గా అభివర్ణించారు. నిర్వాహకులు దావులూరి వీరభద్రరావుకు వీవీఎల్‌ఎన్ స్మారక సంగీత సాహిత్యరత్న పురస్కారం ప్రదానం చేశారు. గోళ్ల నారాయణరావు, డాక్టర్ వెన్నావల్లభరావు, తెలగారెడ్డి సత్యానందం పాల్గొన్నారు. యువ వయోలిన్ కళాకారిణి దావులూరి మరసిజ పలు సంప్రదాయ కీర్తనలను వయోలిన్‌పై పలికించారు.

• ఆత్మీయ స్వాగతం

విజయవాడ సత్యనారాయణపురం లలిత కల్యాణ మండపంలో బుధవారం జరిగిన వేద సభకు కంచి పరామచర్య శంకర విజయేంద్ర సరస్వతి స్వామిజీ హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామిజీకి వేద పండితులు ఆత్మీయ స్వాగతం పలికారు. – సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ.

